

# పేదోడి 'గడి'

కె.వి. నరేందర్

కుండపోతగా వర్షం...

మూడ్రోజుల్నుంచీఎడతెరిపి లేకుండా... ఆకాశం పగుళ్ళు వారుతున్నట్టు మెరుపులు... విరిగిపడుతున్నట్టు ఉరుములు...

ఎల్లయ్య భార్య ఇంట్లో కురుస్తున్న చోటల్లా గిన్నెలు పెట్టింది.

ఇల్లంతా తడి... తడి... ఇద్దరు పిల్లలు వర్షానికి బడిలేనందుకు సంతోషంగా ఇల్లంతా ఎగురుతూ, వర్షంలో తడుస్తూ ఆడుకుంటున్నారు. చాయ పెట్టడానికి తడిసిపోయిన కట్టెల పొయ్యిని ఊదుతూ... కళ్ళు మండుతుంటే చీరె కొంగుతో అద్దుకుంటూ మంట రాజేస్తోంది ఎల్లయ్య భార్య నర్సవ్వ.

ఇల్లంతా పొగజూరింది.

ఇంట్లోంచి బయటికి చూస్తున్న ఎల్లయ్యకి పందిట్లోంచి ఎద్దు అరుపు వినిపించింది దీనంగా...

ఎల్లయ్య మనస్సు కలుక్కుమంది.

**అ**ప్పుడే స్టీలు గ్లాసులో చాయ తెచ్చి భర్తకిచ్చింది నర్సవ్వ.

"మూడ్రోజుల్నుంచీ జల్లెడవట్టినట్టె పడవట్టె... వరి గడ్డి అంత నానిపాయె. జీవాలు అరువవట్టె. పోనీ విడిచిపెడదామనుకుంటె... పెసరు చేన్లకాలం. ఎవనిచేన్లనన్న పడ్డయంటే మల్ల పంచాయతీలు... దండుగలు..." అన్నాడు భార్యతో చాయ గ్లాసు పదిలంగా తీసుకుంటూ.

"తుపాను లెక్కనే వున్నది. పసుల మల్లిగాడు బర్లను కూడా కొట్టుకుపోతలేడు. ఆనికేం సుకమచ్చింది ? పందిరంత రొచ్చు రొచ్చు కావట్టె... చెత్రి పట్టుకపోయి చెరువుకట్టపొంట ఎడ్లను మేపుకత్తవా?" అంది ఉరుస్తున్న పైకప్పు కేసి చూస్తూ నర్సవ్వ.

"గదే సూత్తన్న... బొంబాయి పోచమ్మ దిక్కు కొట్టుకపోయి మేపుకత్త. ఇల్లంత గిట్ల ఉరిసి పీతిరికుంట లెక్క గావట్టె. గీ ఎండకాలమన్నా బెంగుళూరు గూన ఏయించుకుందామంటే... ఎప్పటి చిప్ప ఏనుగుల్నేనాయె... రైతు మంచిగ బతికే కాలాన్ని మా తాతలు సూళ్ళేదు. మా అయ్యలు సూళ్ళేదు. ఇగ మేం కూడా చూడం గావచ్చు... థూ... నీ యవ్వబతుకు..." బూతుమాట తిట్టుకున్నాడు ఎల్లయ్య.

"ఆ కాలమోల్లకన్న మనమే నయం తియ్. బుక్కెడంత అన్నం తింటున్నం. గంజి అంటె ఎట్లుంటదో మన పోరగాండ్లకు తెలుస్తదా ? మనమేమర్చిపోతిమి" అంది నర్సవ్వ.

"నీ యవ్వ... చాయ ఉడుకులేదేందే ?"

"మరి నేనేం జెయ్యాలె... కట్టెలు మండుత లెవ్వు."

అప్పుడే నిక్కరంతా బురద పూసుకుని ... తడిసిపోయి పరిగెత్తుకొచ్చాడు. వాళ్ళ చిన్న కొడుకు.

వస్తూనే... "బాపూ... భాస్కరనోళ్లింట పెద్ద నాగుంబాము జొచ్చింది. కట్టె దీస్కోని నిన్ను రమ్మంటుండ్రు" అన్నాడు ఎగపోస్తూ.

ఎల్లయ్య లేచి కట్టె కోసం వెతుకుతుంటే...

"నువ్వు సంపుతవా ఏంది ? గా పాపం మన కెందుకు ? ఆల్లు ఈ యేడు మల్లన్న దేవునికి పెట్టుకోలే... గందుకే అచ్చిందేమో... నేను బాయిమీదికి వోయి చాయె గిన్నెలు కడుక్కత్త. నువ్వు జెల్దినచ్చి ఎడ్లను మేపుకురా..." అని చెప్పి బావి వైపు పోయింది.

కర్ర దొరక్క పోవడంతో ఎల్లయ్య కొడుకుని తీసుకుని భాస్కర్ ఇంటివైపు వెళ్ళిపోయాడు.

అప్పుడు...

అతి గంభీరంగా ... చిట్ చిట్ మన్న శబ్దాలు... ఆ వెంటనే దభిల్లుమన్న శబ్దంతో ... వర్షంలో తడిసి తడిసి ... ఆ ఇల్లు కూలిపోయింది.

బావి మీంచి ఆ శబ్దం విన్న నర్సవ్వ "అయ్యో ... కొంపకూల్తంది..." అన్న అరుపులు పందిరి కింది పశువుల అరుపుల్లో కల్సిపోయింది."

నర్సవ్వ ఏడుస్తూ... 'అయ్యో... రాండ్రి... రాండ్రి... మా ఇల్లు కూలింది. పందిరి

కూలింది. పసువులు చచ్చిపోయినయ్...'' అని అరుస్తుంటే ... నిమిషాల్లో అంతా పరిగెత్తు కొచ్చారు.

ఎల్లయ్య విషయం తెల్సి పరిగెత్తుకొచ్చాడు.

ఇల్లు కూలిపోయింది. ఇల్లుతోపాటు పందిరి... దాని కింద చచ్చిపోయిన మూగ జీవాలు...

బీభత్సంగా ఉందా దృశ్యం.

పన్నెండు వేల విలువ జేసే రెండు ఎడ్లు, సూడి బర్రె, చిన్నోడు పోరుపెడితే ఈ మధ్యే మూడొందలు పోసికొన్న చిన్న లేగదూడ. రెండు కోళ్ళు, ఒక మేక పిల్ల... అన్నీ చచ్చిపోయాయి.

ఎల్లయ్య గుండె పగిలింది.

ఎక్కసారిగా బావురుమన్నాడు.

పక్కింటి యశోదమ్మ పరిగెత్తుకొచ్చి నర్సవ్వని పట్టుకుని శోకం పెట్టింది.

"గిదే అదృష్టమనుకో బిడ్డా... ఇంకా నయం. మీకేం కాలేదు. దేవుడు మనందున్నడు బిడ్డో. మీకేమన్నయితే ఎట్లుండునే తల్లీ...'' అంటూ ఏడుస్తోంది. కొందరు ఆడవాళ్ళు నర్సవ్వని ఓదారుస్తున్నారు.

ఎల్లయ్య బాధగా... కన్నీళ్ళతో ఆకాశం వైపు చూశాడు. మేఘాలు భయంగా పరిగెడుతున్నాయి.

అప్పుడే వచ్చిన సర్పంచ్ ఎల్లయ్య భుజం మీద చేయి వేశాడు. ఎల్లయ్య కన్నీళ్ళతో చూస్తుంటే...

"బాధపడకు ఎల్లయ్యా... గిట్ల ఇండ్లు కూలిపోతే గవర్నమెంటు ఆరు వేల రూపాయలిస్తది. రేపోసారి మనం ఎం. ఆర్. వో. ఆఫీస్‌కెళ్దాం'' అన్నాడు బాధగా. సర్పంచ్‌ని చూసిన నర్సవ్వ ఏడుస్తూ వచ్చి అతడి కాళ్ళ మీద పడవోయింది.

"వద్దు ... వద్దు... నాతోని అయ్యేంత నేను జేస్త'' అన్నాడు వెనక్కి జరుగుతూ.

ఊరు తరలి రావడం మొదలెట్టింది. ఇంకా తుంపర రాలుతూనే ఉంది.

★ ★ ★ ★

మర్నాడు —

ఎల్లయ్య, సర్పంచ్ మండలానికి పోయి ఎం. ఆర్. వో. ను కలిసి విషయం చెప్పారు. ఆయన వి. ఏ. వో. కి విషయం చెప్పమన్నాడు. అదే రోజు జగిత్యాలలో ఉండే వి. ఏ. వో. దగ్గరికి వచ్చి ఇల్లు కూలిపోయినట్లు చెప్పారు.

వర్షం వెలిసిన మూడ్రోజులకి ఆయన కూలిపోయిన ఇంటిన పంచనామా చేయడానికి వచ్చాడు. ఏ వేవో ఫారాలు నింపుకున్నాడు. వేలి ముద్రలు వేయించుకున్నాడు.

"రేపోసారి ఆర్. ఐ. (రెవిన్యూ ఇన్‌స్పెక్టర్) సాబ్‌ని కలువుండి'' అన్నాడు. సర్పంచ్ అతడికి వంద రూపాయలిప్పించాడు ఎల్లయ్య చేత. అప్పటికే దాచిపెట్టుకున్న నూట యాభై రూపాయలు ఖర్చయిపోయాయి.

పోస్ట్‌మాన్ ప్రభాకర్ దగ్గర పదిహేను వందలు అప్పు తీసుకున్నాడు. సర్పంచ్‌కి తీరిక లేకపోవడంతో ఎల్లయ్యే రెవిన్యూ ఆఫీస్ చుట్టూ తిరగడం మొదలెట్టాడు.

వారం ... పది ... పదిహేను... ఇరవై రోజులూ గడిచాయి.

అటెండర్‌కి, జూనియర్ అసిస్టెంట్‌కి, ఆర్ఐకి, ఆ పదిహేను వందలూ ముట్టాయి.

పక్కింటి యశోదమ్మ ఇంట్లో ఓ గది ఖాళీగా ఉండడంతో దాంట్లోనే తలదాచుకుంటున్నారు. ఓ రోజు సడెన్‌గా స్కూటర్ మీద ఊడిపడ్డ వి. ఏ. వో. లచ్చిరెడ్డి "ఎల్లయ్యా... నీకు ఇంకో రెండ్రోజుల్లో డబ్బు సాంక్షనైతది. కానీ అర్జెంటుగా అయిదు వందల రూపాయలు కావాలె...'' అన్నాడు.

"ఇప్పుడు లేవుగద సారూ...'' ఎల్లయ్య నసిగాడు.

"లేవు గీవు అనొద్దు. నీ పని కోసం నేనెంత తిరుగుతున్ననో నీకు కనపడ్తలేదా? నాక్కూడా పెండ్లాం, పోరగండ్లున్నరు. ఎట్లమరె లేవంటే...'' చిరాగ్గా అడిగాడు.

"కొంచెంసేపు ఆగుండ్రి... గా ఉపసర్పంచ్ నడిగిత్త...'' అని పరిగెత్తాడు.

పావు గంటలో అయిదొందలు తెచ్చి వి. ఏ. వో. లచ్చిరెడ్డి చేతిలో పెట్టాడు.

లచ్చిరెడ్డి స్కూటర్ స్టార్ట్ చేయబోతూ "ఎల్లన్నా... నీ మనసుల్నే ఉంచుకుంట నంటే నేనోమాట జెప్త. ఆర్. ఐ. గాడు బద్మాష్ ఉన్నడు. నువ్వు ఆన్ని నమ్మకు. నువ్వు డైరెక్టుబోయి జగిత్యాల్ని ఎం. ఆర్. వో. సాబ్ ఇల్లుంటది విద్యానగర్‌ల. ఆయన లేకున్నా ఆయన పెండ్లాం చేతుల్నన్నా... వెయ్యి రూపాయలు పెట్టిరా. ఇగ తర్వాతి కథంతా నేను జూస్కుంట'' అన్నాడు. వెంటనే స్కూటర్ స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు.

ఎల్లయ్య గుండెల్లో రాయి పడింది.

అలాగే అన్నట్టు బాధగా తలూపాడు. తర్వాత తేరుకుని రామేశం ఇంటివైపు నడిచాడు వెయ్యి రూపాయల అప్పు కోసం.

★ ★ ★ ★

వారం రోజులు గడిచాయి.

ఓ అర్ధరాత్రి ... డిటోనేటర్ల శబ్దాలతో ఊరు ఉలిక్కిపడింది.

అంత చీకట్లోనూ... అంత నిశ్శబ్దంలోనూ.. భయం భయంగా ఊరంతా పాకిన వార్త.

"దొర గడీని నక్సలైట్లు పేల్చేసిండ్రు.''

అందరి వూహలూ... పోలీసోల్లతో ఏం ముప్పు వస్తుందోననే...

భయం భయంగా తెల్లవారింది. ఊరంతా కదిలింది.

ఏనాడో దొర విడిచి పెట్టిపోయిన పాడువడ్డ గడీ...

## రాణి ముఖర్జీకి కమల్ పియానో పాఠాలు!

'హేరామ్' కమలహాసన్ చిత్రం. అందులో షారూఖ్‌ఖాన్ నటిస్తున్న సంగతి తెలిసిందే. రాణీ ముఖర్జీ కూడా ఓ పాత్ర పోషిస్తోంది. కమలహాసన్‌ను గురించి రక రకాలుగా చెప్పుకుంటారు కదా. మరి రాణి ఏమంటుంది?



"పది రోజులు కమల్‌జీతో కలిసి పని చేశాను. ఆయనే ఓ సంస్థ. ఎన్నో విషయాలు నేర్పారు. ప్రతి నటీనటుడూ దర్శక నిర్మాతల్లో ఏమేం ఉండాలని కోరుకుంటారో అవన్నీ ఉన్నాయి కమల్‌జీలో. నేను తమిళ రంగానికి కొత్త దాన్ని. ఆయన నాకు తమిళం నేర్పుతున్నారు. అంతేకాదు పియానో వాయించడం కూడా నేర్పారు'' అంటుంది. అంటే రాణీ ముఖర్జీ గొప్ప పియానో కళాకారిణి అయిపోతుందా ఏమిటీ?

## అంబానీ కోడలి క్రియేటివిటీ

కార్గిల్ అమర వీరుల కుటుంబాలకోసం ప్రతి ఒక్కరూ చేతనైనంతలో నేటికీ ఏదో ఒక సహాయం చేస్తూనే ఉన్నారు. రిలయెన్స్ అధినేత ధీరూబాయ్ అంబానీ కోడలు (ముఖేశ్ అంబానీ భార్య) నీతా అంబానీ కూడా తన సృజనాత్మకతను



కార్గిల్ బాధిత కుటుంబ సభ్యుల సంక్షేమంకోసం ఉపయోగించారు. హృదయాన్ని కదిలించే విధంగా కార్గిల్‌పై ఆమె రూపొందించిన 8నిముషాల డాక్యుమెంటరీని ఇటీవల ముంబైలో ప్రదర్శించినప్పుడు కంటతడి పెట్టని ప్రేక్షకులు లేరు. డాక్యుమెంటరీ చూసి స్పందించిన కొందరు, వీర జవానుల బిడ్డలను దత్తతు తీసుకునేందుకు ముందుకు వచ్చారు. ఇలా తీసుకోవాలనుకుంటున్నవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. రోటరీ క్లబ్ సభ్యుల కోసం ఈ డాక్యుమెంటరీని ప్రదర్శించినప్పుడు 25 లక్షల రూపాయల దాకా వసూలయ్యాయి.

అక్కడక్కడా పిచ్చి మొక్కలు, ఆకుపచ్చ నాచు పెరిగి... శిథిలమైపోయిన గడీ... నక్సలైట్ల భయానికి పదిహేనేళ్ళ క్రింద దొర విడిచి పెట్టిపోతే... కుక్కలకీ, మేకలకీ, ఆడవాళ్ళ దొడికీ, పిల్లల దాగుడుమూతలకీ, [illegible] యమై పెచ్చులూడి భయంకరంగా ... ఊరి మధ్యలో కాముని భూతంలా నిలుచున్న గడీ...

నక్సలైట్లు ఎందుకు పేల్చారోగాని... గడీ కుప్పకూలింది.

ఎనిమిదింటి వరకూ పోలీసు బలగాలు, రెవిన్యూ సిబ్బంది దిగారు.

గడీని 'పంచనామా' చేశారు.

గడీని చూడ్డానికి వచ్చిన రెవెన్యూ సిబ్బందిని చూడగానే ఎల్లయ్య ప్రాణం లేచివచ్చింది. ఎం. ఆర్. వో. వెనకాలే వచ్చి నిలుచున్నాడు.

హైదరాబాద్‌లో సెటిలైన నర్సింగ్‌రావ్ దొరకి విషయం ఫోన్‌లో చెప్పడానికి ఎం. ఆర్. వో. సర్పంచ్ ఇంటికి వెళ్ళాడు. ఎల్లయ్య కూడా వెనకే వెళ్ళాడు.

హైదరాబాద్‌కి డయల్ చేశాడు ఎం. ఆర్. వో.

నర్సింగ్‌రావ్ లైన్లోకి రాగానే "సార్... నేను ఎం. ఆర్. వో. ని, మీ గడీని నక్సలైట్లు పేల్చేశారు" అని చెప్పాడు.

"సరే... ఎంత వాల్యూయేషన్ కడుతున్నారు?"

"సార్... ఏడు లేక ఎనిమిది అనుకుంటున్నాం."

"దాని వాల్యూయేషన్ ఎనిమిది లక్షలు రాయండి. నేను అటు వచ్చినప్పుడు కలుస్తాను."

"సరే... సార్..."

"నక్సలైట్ల కడుపు చల్లగుండ..." అవతల్నించి దొర నవ్వాడు.

"వుంటాన్సార్" అని ఫోన్ పెట్టాడు ఎం. ఆర్. వో.

సర్పంచ్ పక్కనే నిలుచున్న ఎల్లయ్యాని చూసి.

"ఎల్లయ్యా... నీ ఇంటికి నాలుగు వేలు సాంక్షనయ్యాయ్. రేపు ఆఫీసుకొచ్చి తీసుకెళ్ళు" అన్నాడు.

"మంచిది సారూ" అన్నాడు ఎల్లయ్య. అప్పుడే అక్కడికి వచ్చిన వి. ఏ. వో. లచ్చిరెడ్డిని చూసి పక్కకి తీసికెళ్ళాడు ఎల్లయ్య.

"సారూ... ఆరు వేలన్నా, ఎనిమిది వేలన్నా వత్తయంటివి. ఎమ్మార్వో సాబ్ ఏమో నాలుగు వేలే అంటుండు" అన్నాడు.

"ఎల్లన్నా... నేనేం జెయ్యాలె చెప్పు. వందసార్లు మొత్తుకున్న, ఆరైగాడు చేసిండు ఇదంతా. ఇప్పుడైతే అచ్చింది తీస్కోరాదే. టైమచ్చినప్పుడు మల్ల నీ కేదైనా లోన్ ఇప్పిస్త తియ్..." అనేసి వి. ఏ. వో. హడావుడిగా వెళ్ళిపోయి రాత పనుల్లో మునిగిపోయాడు.

ఎస్సయ్ కూడా సర్పంచ్ ఇంటికి రావడంతో [illegible] హడావుడి పడుతున్నాడు.

"ఎల్లయ్య... ఎమ్మార్వో సాబ్ రేపు నీ పైసలిత్తడు గనీ... ఇంటెనకకి పోయి మూడు కోళ్ళని కొయ్యిపో... ఇయ్యాల్ల అమీన్‌సాబ్, ఎమ్మార్వో సాబ్ మనింట్లనే తింటరు" అన్నాడు.

ఎల్లయ్యకి కోళ్ళని కోయక తప్పింది కాదు.

★ ★ ★ ★

మర్నాడు సాయంత్రం

నీరసంగా వచ్చిన భర్తని చూసి నర్సవ్వ అడిగింది.

"పైసలిచ్చిండ్రా?"

నిస్సత్తువగా కూలబడుతూ... జేబులోంచి డబ్బు తీసి నర్సవ్వ చేతిలో పెట్టాడు. పది రూపాయల కాగితాల్ని పదిలంగా లెక్క పెట్టి "గిదేందయ్యా... ఇంట్లోకెళ్ళి మొదట్లో తీసుకుపోయిన... గదే నూట యాభై రూపాయలు దెచ్చినవ్" అంది ఆందోళనగా.

"పట్వారీ ఖర్చు, సర్పంచ్ ఖర్చు, ఎమ్మార్వో ఖర్చు, ఆరై ఖర్చు, నా బస్ కిరాయిలు అన్నీ పోంగ నాలుగు వేలల్ల కెళ్ళిగా... నూట యాభై రూపాయలే మిగిలినయ్...."

ఆవేదన ... ఆక్రోశం... దుఃఖం ... సమ్మిళితమై నర్సవ్వ గుండెని తాకాయి.

"థూ... నీయవ్వ ... దొడ్డికి పోవడాన్కి కూడా పనికిరాని పాడువడ్డ గడీలు కూలితే లచ్చలకు లచ్చలిత్తరు... ఆకుపచ్చటి గూడూ కూలిపోతే లంచాలు దిగమింగి గీ పైసలిత్తరా... ఆల్ల మొఖాలమీదనే కొట్టిరాకపోయినవ్..." నూట యాభై రూపాయల్ని ఎల్లయ్య మీదికి విసిరికొట్టింది.

నర్సవ్వ మనసులో కూలిపోయిన ఇల్లు మెదిలింది.

గోడకి జేరగిల బడి సన్నగా ఏడ్వడం మొదలెట్టింది.

ఎడ్లు... సూడిబర్రె... లేగడ... మేకపిల్ల... ఒక్కొక్కటిగా ఎల్లయ్యకి గుర్తొచ్చాయి.

గుండె పగిలింది....

భార్యని దగ్గర తీసుకుని ... బావురుమంటూ ఏడుస్తున్నాడు. అర్థంకాకపోయినా ... అన్నం తింటున్న పిల్లలిద్దరూ ఏడ్వడం మొదలెట్టారు.

వాళ్ళ ఏడ్పు... నాలుగ్గోడల మధ్యే శిథిలమైపోతోంది.

వాళ్ళని ఓదార్చడానికి ఏ ప్రభుత్వ పథకాలూ లేవు... వున్నా లంచమివ్వడానికి మిగిలిందేమీ లేదు... !!

●

## నేను చెప్పనుగాక చెప్పను...

...అంటోంది ఊర్మిళా మాతోండ్కర్. ఇంతకూ ఆమె చెప్పదలచని ఆ సంగతేమిటో తెలుసా ? ఆమె పెళ్ళి, అదీ రామ్‌గోపాల్ [illegible] చిత్రంలో [illegible] మరో అమ్మాయి ఉండదు. పైగా రాము 'ఊర్మిళే నా అభిమాన హీరోయిన్! ఆమెను తెర మీద చూడడం నాకు చాలా ఇష్టం' వంటి స్టేట్‌మెంట్‌లో ఇదివరకే చాలా చెప్పాడు. జూహీ చావ్లాలా (జై మెహ తాను పెళ్ళాడి నాలుగేళ్ళయింది) ఊర్మిళ కూడా రామును గప్‌చిప్‌గా పెళ్ళాడేసి బయటికి చెప్పడం లేదేమిటని జనం చెవులు కొరుక్కుంటున్నారు. దానికి ఊర్మిళ "నిజంగానే రామూజీకీ, నాకూ ఏమీలేదని చెప్పి చెప్పి అలసి పోయాను. అయినా నా జీవితం , నా ఇష్టం ! పెళ్ళి గురించి నా కింత దాకా ఆలోచనే లేదు. అదీగాక, ఇంతకాలంగా మీ అందరి నోళ్ళలోనూ పడినానిన నా పెళ్ళి అంత రహస్యంగా ఏమీ జరగదు. తప్పకుండా అందరికీ చెప్పి బాహాటంగానే చేసుకుంటా" అంది.



## యాంటీ సెంటిమెంట్

ఎన్నికల ప్రచారంలో బి.జె.పి సహా వైరి పక్షాలన్నీ సోనియాగాంధీ జాతీయతను ప్రధానాంశం చేసి వోటర్లను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేశాయి. మన భాష తెలీని వారు కిరాణా కొట్లో పనిచేయడాని కూడా పనికిరానప్పుడు, దేశాన్ని ఎలా పరిపాలిస్తారంటూ బి.జె.పి. పరిహాసం చేయగా, ఒక విదేశీ వనితకు ఎలా పట్టం కట్టగలం అని కొందరు జాతీయవాదులు ప్రశ్నించారు. మేనకా గాంధీ కుమారుడు వరుణ్‌గాంధీ (19) కూడా వారికేమాత్రం తీసిపోలేదు. సోనియా పోటీ చేస్తున్న రెండో నియోజకవర్గం అమేథీలో పర్యటిస్తూ ఆంటీకి వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. దాంతో— 'నాదీ నెహ్రూ—గాంధీల ఫ్యామిలీనే' అని చెప్పుకుంటున్న సోనియా విజయానికి అమేథీలో ఇక నూకలు చెల్లినట్లేనని బి.జె.పి. సంతోషపడుతోంది. ఫలితాలు వస్తేగానీ ఏ సంగతీ తెలీదు.

